క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ నగదు చెక్కుల పంపిణీ



క్రోసూరు: ముఖ్యమంత్రి సహాయ నిధి నగదు చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మంగళవారం పంపిణీ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పెదకూరపాడు మండలం రామాపురం గ్రామానికి చెందిన చేగు నాగమల్లేశ్వరికి రూ.90 వేలు, అమరావతి మండలం పెదమద్దూరుకు చెందిన రమావత్ నాగస్వామి నాయక్‌కు రూ.70 వేలు, పెదకూరపాడుకు చెందిన షేక్ మస్తాన్ షరీఫ్‌కు రూ.70 వేలు, అమరావతి మండలం అత్తలూరుకు చెందిన కొండవీటి తేరేజమ్మకు రూ.65 వేలు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

లింగ వివక్ష లేని సమాజం స్థాపిద్దాం



పెదకూరపాడు: లింగ వివక్షత లేని సమాజం స్థాపించేందుకు అందరూ కలిసి రావాలని 75త్యాళ్ళూరు ఐసీడీఎస్ పెదకూరపాడు సూపర్‌వైజర్ షేక్ మున్ని అన్నారు. 75త్యాళ్ళూరు జెడ్పీ పాఠశాలలో లింగవివక్షత, బాల్య వివాహాలు, పౌష్టికాహారం, భ్రూణ హత్యలు, ఆడపిల్లల అక్రమ రావాణాపై కిషోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ మున్ని మాట్లాడుతూ సామాజికంగా, విద్యా పరంగా, ఆర్థికంగా బాలికలకు సమాన ప్రోత్సాహం అందించాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు అన్నపురెడ్డి శ్రీనివాస రెడ్డి, పేరేంట్స్ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

భ్రూణ హత్యలు నేరం

అమరావతి: లింగ వివక్ష చూపకూడదని, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించటం నేరమని అత్తలూరు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్.మౌనిక అన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో లింగ వివక్ష, భ్రూణహత్యల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అత్తలూరు పీహెచ్‌సీ వైద్యాధికారి శివరత్నకుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షేక్ పెద్ద ఇమాంబీ, ఏఎన్‌ఎంలు, హెల్త్ సూపవైజర్‌లు పాల్గొన్నారు.

పన్ను వసూలు వేగవంతం చేయాలి

క్రోసూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయాన్ని గురువారం డివిజనల్ పంచాయతీరాజ్ అధికారి పుట్టా రమణయ్య మంగళవారం సందర్శించారు. పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి ఇంటిపన్ను వసూలు, పంచాయతీ పురోగతిపై సమీక్షించారు. ఈ నెలాఖరుకల్లా 50 శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈవోపీఆర్డీ పి.శివరామయ్య, పాల్గొన్నారు.

రేపు వైఎస్సార్ సీపీ బీసీ ఆత్మీయ సదస్సు

క్రోసూరు: స్థానిక మార్కెట్‌యార్డు సమీపంలో గురువారం సాయంత్రం వైఎస్సార్ సీపీ బీసీ ఆత్మీయ సదస్సు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే నంబూరుశంకరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, నరసరావుపేట పార్లమెంట్ ఇన్‌చార్జి పొలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, ముదిరాజు కార్పొరేషన్ చైర్మన్ నారాయణ ముదిరాజ్, జంగం కార్పొరేషన్ చైర్మన్ వెలివేటి ప్రసన్న, పెదకూరపాడు నియోజకవర్గ పరిశీలకుడు పైలా సోమినాయుడు పాల్గొంటారని తెలిపారు. బీసీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశం

అచ్చంపేట: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు పార్టీ కార్యకర్తలు, నాయకుల సమావేశం నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొంటారని పేర్కొన్నారు.

వడ్డవల్లిలో శ్రీవారికి లక్ష తులసీ పూజ



సత్తెనపల్లి: భీష్మ ఏకాదశి సందర్భంగా పట్టణంలోని వడ్డవల్లి శ్రీరామాలయం వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం 108 మంది మహిళలు లక్ష తులసి పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై వాసుదేవుని, కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు పొందారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సంక్షోభం అధిగమించి సంక్షేమం

• సాగునీరు లేక మగాణి మెట్ట భూములుగా మారుతున్న తరుణంలో.. వ్యవసాయం సంక్షోభంలో పడిన సమయంలో అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పెదకూరపాడులో నియోజకవర్గంలో ఒకేసారి 14 ఎత్తిపోతల పథకాలు ప్రారంభించారు. జలదాతగా 75త్యాళ్ళూరు గ్రామంతో పాటు నియోజకవర్గంలోని 40వేల ఎకరాలు సస్యశ్యామలం చేశారు.

• సంక్షేమం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం అంటే ఇదే అన్న రీతీలో పాలనను పరుగులు పెట్టించారు. రూ.34కోట్ల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో 75త్యాళ్ళూరు రూపురేఖలే మార్చేశారు. పెద్ద పంచాయతీ 75త్యాళ్ళూరుకు తండ్రి వైఎస్సార్, తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సేవలను ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికి మరువలేరు.

- నాడు రాజన్న, నేడు జగనన్న
- 75త్యాళ్ళూరు అభివృద్ధికి విశేష కృషి
- 14 ఎత్తిపోతల పథకాలతో జలయజ్ఞం
- నియోజకవర్గంలో 40 వేల ఎకరాలు సస్యశ్యామలం చేసిన వైఎస్సార్
- రూ.34కోట్లతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు..
- అభివృద్ధికి కేరాఫ్‌గా మార్చిన సీఎం వైఎస్ జగన్



నాడు-నేడు నిధులతో నిర్మించిన జేబీ పాఠశాల



గ్రామ సచివాలయం



పెదకూరపాడు: నాగర్జున సాగర్ కుడి కాలువ చివరి భూములుగా ఉన్న పెదకూరపాడు నియోజకవర్గంలో 2004కు ముందు సాగునీరు లేక మగాణిని మెట్ట భూములుగా మార్చారు. వ్యవసాయం సంక్షోభంలో పడిన సమయంలో అధికారంలోకి వచ్చిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నియోజకవర్గంలోని 75త్యాళ్ళూరు, ధరణికోట, మునగోడు, హుస్సేన్ నగరం, గ్రంధసిరి, క్రోసూరు, అనంతరవరం, పెద్దపాలెం, గింజుపల్లి, వేల్పూరు గ్రామాల్లో ఎత్తిపోతల పథకాలను రూ.229 కోట్ల వ్యయంతో నిర్మించారు. దీంతో సుమారు 40 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది. అంతే కాకుండా 30 గ్రామాలను తాగునీరు సరఫరా అవుతూ దాహార్తిని తీరుస్తోంది. ఈ పథకాలతో ఇక్కడ ప్రస్తుతం వాణిజ్య, ఆహార పంటలతో గతంలో బీడుగా ఉన్న పొలాలు బంగారు భూములుగా విరాజిల్లుతున్నాయి. ఇలా వైఎస్సార్ అన్నదాత గుండెల్లో జలదాతగా నిలిచారు.


75త్యాళ్ళూరు ఎత్తిపోతల పథకం ద్వారా నీటి సరఫరా (ఫైల్)


దేవదాయ శాఖ నిధులతో నిర్మించిన కొదండ రామాలయం

75త్యాళ్ళూరు గ్రామంలో.. సంక్షేమ పథకాల లబ్ధిదారులు..		
పథకాలు	లబ్ధిదారులు	చేకూరిన లబ్ధి
జగనన్న అమ్మ ఒడి	495	రూ.2.29,36,468
జగనన్న విద్యా దీవెన	328	రూ.1,00,65,310
జగనన్న వసతి దీవెన	249	రూ.41,15,760
వైఎస్సార్ రైతు భరోసా	785	రూ.3,98,72,000
వైఎస్సార్ పంట బీమా	615	రూ.78,23,458
వైఎస్సార్ సున్నావడ్డీ(రైతులకు)	192	రూ.6,74,550
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	62	రూ.4,78,395
వైఎస్సార్ పెన్షన్ కానుక	866	రూ.8,28,44,500
వైఎస్సార్ చేయూత	219	రూ.87,56,250
వైఎస్సార్ ఆసరా	931	రూ.4,89,56,029
వైఎస్సార్‌సున్నా వడ్డీ(డ్వాక్రా)	1065	రూ.21,50,543
వైఎస్సార్ కాపు నేస్తం	32	రూ.14,40,000
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	190	రూ.51,45,000
వైఎస్సార్ కల్యాణమస్తు	1	రూ.1,00,000
వైఎస్సార్ ఆరోగ్య శ్రీ	213	రూ.94,46,712
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	126	రూ.8,89,125
హౌసింగ్	87	రూ.74,99,324
వైఎస్సార్ బీమా	16	రూ.19,80,000
వైఎస్సార్ వాహన మిత్ర	15	రూ.4,00,000
జగనన్న చేదోడు	35	రూ.5,60,000
కొవిడ్ సాయం	1,411	రూ.14,11,000
జగనన్న తోడు (వడ్డీ)	107	రూ.47,953


సచివాలయం నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు

అభివృద్ధికి నిలువెత్తు సాక్ష్యాలు

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక.. 75త్యాళ్ళూరు గ్రామంలో అనేక భవనాలు, పాఠశాలలు, దేవాలయం, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మించారు. రూ.40 లక్షలతో గ్రామ సచివాలయం, రూ.22లక్షలతో రైతు భరోసా కేంద్రం, పీహెచ్‌సీ అభివృద్ధికి రూ.30లక్షలు, దేవదాయ శాఖ నిధులు రూ. 40లక్షలతో కొదండ రామాలయం నిర్మాణం, రూ.20లక్షల సచివాలయం నిధులతో సీసీ రోడ్డు, నాడు-నేడు కింద రూ.70 లక్షతో జేబీ పాఠశాల, రూ.1.77 కొట్లలతో జెడ్పీ ఉన్నత పాఠశాల, రూ.30లక్షలతో ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల అభివృద్ధి, రూ.20లక్షలతో బీసీ కాలనిలో కమ్యూనిటీ హాలు, పంచాయతీ నిధులతో సీసీ రోడ్డు, జలజీవన్ మిషన్ కింద రూ.80 లక్షలు, జగనన్న కాలనీలో 250 మందికి ఇళ్ల పట్టాలు. ఈ కాలనీలకు రూ.40 లక్షలతో నీరు, విద్యుత్ సౌకర్యం కల్పించారు. జెడ్పీ నిధులు రూ.30లక్షతో సీసీ రోడ్డు నిర్మించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేశారు. ఇవన్నీ అభివృద్ధికి సాక్ష్యాలుగా నిలస్తున్నాయి. మండల వ్యవస్థ రాకముందు చుట్టుపక్కల 60 గ్రామ పంచాయతీలకు 75త్యాళ్ళూరు సమితి కేంద్రంగా ఉంది. గ్రామంలో సుమారు 8వేల మంది జనాభా.. 4వేలకు పైగా ఓటర్లు ఉన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమం..



సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందాయి. ఇచ్చిన హామీలే కాక అంతకు మించి లబ్ధి చేకూరింది. వైఎస్సార్, వైఎస్ జగన్‌లను మా గ్రామం ఎప్పటికి మరువదు. మా గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారు.

–ఈదా సాంబిరెడ్డి, క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్, మాజీ సర్పంచ్.

అభివృద్ధి, సంక్షేమం చేసి చూపించాం..



అభివృద్ధి, సంక్షేమం అంటే ఎమిటో చేసి చూపించాం. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కుల, మత, వర్గ, పార్టీ భేదాలు లేకుండా అందరికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించాం. చేసింది ధైర్యంగా ప్రతి ఇంటికి వెళ్లి చెబుతున్నాం. మళ్లీ ఆశీర్వదించండి అని ప్రజలను కోరుతున్నాం.

–నంబూరు శంకరరావు, ఎమ్మెల్యే పెదకూరపాడు.

జలదాతగా నిలిచిపోయారు



మా ప్రాంత రైతుల గుండెల్లో జలదాతగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, మా గ్రామ అభివృద్ధి, సంక్షేమ దాతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మా గుండెల్లో కొలవయ్యారు. వారు అందించిన సేవలు మరులేనివి. నేటికి సశ్యశామలంగా మా ప్రాంతం ఉందంటే అది తండ్రి, తనయుల పుణ్యమే.

–జి.అంజిరెడ్డి, ఎత్తిపోతల పథకం చైర్మన్, 75త్యాళ్ళూరు.

ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) కింద మొత్తం
రూ. **25,75,92,377**

పరోక్ష ప్రయోజనాలు (నాన్ డీబీటీ) కింద మొత్తం
రూ.**8,49,13,707**

మొత్తం డీబీటీ, నాన్ డీబీటీ కింద 75 త్యాళ్ళూరుకు
రూ.**34,25,06,084**
నగదు వచ్చింది.

ప్రజా సమస్యల పరిష్కార వారధులు వలంటీర్లు

'వలంటీర్లకు వందనం'లో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

క్రోసూరు: వలంటీర్లు కేవలం జీతం కోసం పని చేసే ఉద్యోగులు మాత్రమే కాదని, ప్రజా సమస్యలు తీరుస్తూ ప్రభుత్వానికి వారధులుగా పనిచేస్తున్నారని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం ఆవరణలో గురువారం వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే శంకరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు వెలది అప్పారావు అధ్యక్షత వహించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన వలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులతో పాటు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. వలంటీర్ వ్యవస్థపై ప్రతిపక్షాలు చేసిన విమర్శలను తమ పనితీరుతో వలంటీర్లే తిప్పి కొట్టారన్నారు. చంద్రబాబు నాయుడు హామీలను మర్చిపోయి ప్రజలను మోసం చేస్తే.. సీఎం జగన్ మాత్రం వాటిని అమలు చేస్తూ మాట నిలబెట్టుకున్నారు. ప్రజలు కొట్టిన దెబ్బకు కాళ్లు విరిగిపోయిన చంద్రబాబు చేతి కర్రలా పవన్ కల్యాణ్‌ను వాడుకుంటున్నారని విమర్శించారు. మరోకర్ర కోసం ఢిల్లీలో కాళ్లు పట్టుకుంటున్నారని ఎద్దేవ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇళ్లకు వెళ్లి అందిస్తున్న వలంటీర్లు కూడా తమ ప్రభుత్వం వల్ల జరుగుతున్న మంచిని లబ్ధిదారులకు వివరించాలన్నారు. వలంటీర్లు, కార్యకర్తలు, నాయకులు కూడా జగనన్న చేసే మంచి పనులు, అభివృద్ధి గురించి ఎక్కువగా మౌత్ పబ్లిసిటీ ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు. మొత్తం 1,378 మంది వలంటీర్లకు రూ.2.11కోట్ల నగదు పురస్కారాలను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అందజేశారు. అందులో సేవా వజ్ర ఐదుగురు, సేవా రత్న 25 మంది, సేవా మిత్ర 1,348 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ఎంపీడీవోలు, పార్టీ నాయకులు నంబూరు కల్యాణ చక్రవర్తి, చిల్కా చంద్రశేఖర్, సర్పంచ్‌లు ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పార్టీ మండలాధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు తుమ్మాప్రతాప్‌రెడ్డి, పెరుమాళ్లపల్లి కోటయ్య, రజనీబాయి, పద్మావెంకటేశ్వరెడ్డి, షేక్ జమీలాగఫూర్, విప్పల వెంకట్రామిరెడ్డి, బెల్లంకొండ మీరయ్య, మాజీ యార్డు చైర్మన్ వెంపా జ్వాల లక్ష్మీనరసింహారావు, మాజీ యార్డు డైరక్టర్ అంబటినారాయణ, ఏఎంసీ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, వైస్ చైర్మన్ గార్లపాటి దాసు, అనుముల కోటిరెడ్డి, పార్టీనాయకులు నంబూరు బాబూరావు, క్రోసూరు టౌన్ పార్టీ అద్యక్షుడు షేక్ అబ్దుల్ ఖాదర్, బూక్యాకామేశ్వరీబాయి పాల్గొన్నారు.


వలంటీర్లకు పురస్కారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే నంబూరుశంకరరావు

నేడు రెంటపాళ్లలో భవనాల ప్రారంభం

ప్రారంభించనున్న మంత్రి అంబటి, కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే అనిల్


సచివాలయం

సత్తెనపల్లి: మండలంలోని రెంటపాళ్ళ గ్రామంలో రూ.40 లక్షలతో సచివాలయం, రూ.23.94 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ. 20.80 లక్షలతో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలతో పాటు రూ.65 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలు ప్రారంభోత్సవానికి సిద్ధమయ్యాయి. బుధవారం రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట పార్లమెంట్ వైఎస్సార్ సీపీ సయన్వయకర్త డాక్టర్ పి.అనిల్ కుమార్‌యాదవ్, జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి భవనాలను ప్రారంభించనున్నారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని పార్టీ మండలాధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.


రైతు భరోసా కేంద్రం


వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్


కమ్యూనిటీహల్

ముగిసిన మొదటి విడత స్కూల్ కాంప్లెక్స్ సమావేశం

ముప్పాళ్ళ: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో నూతన విద్యా విధానం అమలుపై మొదటి విడత స్కూల్ కాంప్లెక్స్ సమావేశం మంగళవారం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానంలో చేపట్టాల్సిన బోధన పద్ధతులపై రిసోర్సు పర్సన్‌లు శిక్షణ ఇచ్చారు. ఐఎఫ్‌బీ, మూల్యాంకన విధానం అమలు, టీఏఆర్‌ఎల్(టీచింగ్ ఎట్ రైట్‌లెవల్)పై అవగాహన కల్పించారు. రిసోర్సు పర్సన్‌లుగా సీఆర్పీలు విద్యాధరి, ఉదయలక్ష్మి, సుబ్బారెడ్డి వ్యవహరించారు. సమావేశానికి ముప్పాళ్ళ, మాదల, నార్నెపాడు కాంప్లెక్స్ పరిధిలోని 35 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయురాలు కె.నాగేంద్రమ్మ పర్యవేక్షించారు.

వివాహిత ఆత్మహత్య

నకరికల్లు: చాగల్లు గ్రామానికి చెందిన అంబటి వెంకట రాజేశ్వరి(28) ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ పి.రాంబాబు మంగళవారం తెలిపారు. మృతురాలి తండ్రి పుట్ట వీరమోగి ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. సంతమాగులూరు మండలం పరిటాలవారి పాలేనికి చెందిన వెంకట రాజేశ్వరికి చాగల్లుకు చెందిన అంబటి రామకృష్ణతో కొన్నేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ముగ్గురు పిల్లలున్నారు. కొన్నాళ్లుగా మృతురాలికి తన భర్త, అత్త, మరిది, ఆడబిడ్డల నుంచి వేధింపులు ఎక్కువయ్యాయి. దీంతో మనస్తాపానికి గురైన ఆమె సోమవారం అర్ధరాత్రి గ్రామంలోని పొలాల్లో గల బిక్షాలు చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పురుగు మందు దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

అచ్చంపేట: స్థానిక పురుగు మందుల దుకాణాల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. శ్రీ వెంకట సుబ్రమణ్యేశ్వర ట్రేడర్స్‌లో వివిధ కంపెనీలకు చెందిన 51 లీటర్ల పురుగు మందులు అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. గుంటూరు రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కె.ఈశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించామన్నారు. వెంకట సుబ్రమణ్యేశ్వర ట్రేడర్స్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా రూ.93,721ల విలువగల పురుగు మందుల నిల్వ ఉంచినట్లు చెప్పారు. రూ.53,390లు విలువగల 15 లీటర్ల పురుగు మందులకు ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేకపోవడంతో వాటి విక్రయాలను నిలుపుదల చేయించినట్లు తెలిపారు. డీలరుపై 6ఏ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కెమికల్ అనాలిస్ నిమిత్తం ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్ లేని పురుగు మందుల శాంపిల్స్ తీసుకున్నట్లు చెప్పారు. అగ్రికల్చరల్ అధికారి కె.వెంకటరామన, సబ్ ఇన్స్‌పెక్టర్ ఎం.రామచంద్రయ్య, వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

గారపాడులో ఆధ్యాత్మిక శోభ

ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ పునఃప్రతిష్టా మహోత్సవం

పెదకూరపాడు: మండలంలోని గారపాడు గ్రామంలో గత రెండు రోజులుగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. సంప్రదాయ పీఠం నిర్వాహకులు డాక్టర్ శ్రీపతి బాలకృష్ణమాచార్యుల శిష్య బృందం నిత్య హోమాలు నిర్వహిస్తున్నారు. కోరిన కొర్కెలు తీర్చే కొంగు బంగారం ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం పునఃప్రతిష్ట మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. గ్రామస్తులు, దాతలు సహాయ సహకారాలతో ప్రసన్నాంజనేస్వామి పునః ప్రతిష్ట మహోత్సవం గురువారం ఉదయం 9.35 నిమిషాలకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గత నెల 18 నుంచి గ్రామంలో నిత్య హోమాలు నిర్వహిస్తున్నారు. దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కంకణాల శివాజి మాట్లాడుతూ ఏంతో నిష్ఠతో ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవతం చేయాలన్నారు.


నిత్య హోమంలో భక్తులు

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీడీఓ డి.జయమణి

నకరికల్లు: వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ డి.జయమణి ఆదేశించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. విద్యుత్ శాఖ ఏఈ నాగ సురేష్‌బాబు మాట్లాడుతూ 24గంటల విద్యుత్ సరఫరాలో భాగంగా ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నర్సింగపాడు గ్రామంలో సబ్‌స్టేషన్ మంజూరైందన్నారు. నిర్మాణానికి స్థల అనుమతుల కోసం నివేదిక పంపామన్నారు. ఓవర్ లోడ్ వల్ల పలుచోట్ల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లు మరమ్మతులకు గురికావడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందన్నారు. సమస్య పరిష్కారమైందని ఇకపై విద్యుత్ కోతలుండవన్నారు. వ్యవసాయశాఖ అధికారి కె.దేవదాసు మాట్లాడుతూ పొలాలకు డ్రోన్‌ల ద్వారా పురుగు మందు పిచికారీకి రైతులకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజా ప్రతినిధులు నుంచి వచ్చిన పలు అభ్యంతరాలకు ఆయ శాఖల అధికారులు సమాధానమిచ్చారు. వైస్ ఎంపీపీ మేచారపు అనురాధ, మండల కో–ఆప్షన్ సభ్యుడు డాక్టర్ షేక్. హుస్సేన్, డాక్టర్ పూజ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రత్నబాబు, ఐసీడీఎస్ సూపర్ వైజర్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చల్లగుండ్లలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

నకరికల్లు: గ్రామానికే సూపర్ స్పెషాలిటీ వైద్యులు వచ్చి అన్నిరకాల వైద్యపరీక్షలు చేయడంతో అందరికీ వైద్యం అందుతోందని డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ రవి అన్నారు. చల్లగుండ్ల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం మంగళవారం నిర్వహించారు. 412 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎంపీడీఓ డి.జయమణి, డాక్టర్ మణికంఠ, డాక్టర్ గౌతమ్, డాక్టర్ కరిముల్లా, అప్తమాలజీ టెక్నీషియన్ రాజకుమారి, సర్పంచ్ సుబ్బారెడ్డి, పంచాయతీ కార్యదర్శి కె.అప్పారావు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు

అచ్చంపేట: చామర్రు వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. 328మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఒకరిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ వైద్యశాలకు రిఫర్ చేశారు. 13మంది చిన్నారులకు, 85మందికి కంటి పరీక్షలు నిర్వహించి, వారిలో 77మందిని కళ్ల జోళ్లకు ఎంపిక చేశారు. బీపీ, షుగర్, మలేరియా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ యం.ఇన్నారావు, స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ సాయిశ్రీనివాసరావు, డాక్టర తేజశ్రీ, ఆరోగ్య విస్తరణాధికారి పి.వెంకట్రావుశ, హెచ్ఎస్ రాధాకృష్ణ, పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.